క్లుప్తంగా

విద్యార్థులకు హెల్మెట్ల పంపిణీ



విద్యార్థులకు హెల్మెట్‌లు అందజేస్తున్న దృశ్యం

మునగపాక: స్థానిక ప్రియదర్శిని పబ్లిక్ స్కూల్‌లో గురువారం క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంఈవో శివనాయుడు మాట్లాడుతూ వాహనంపై వెళ్లేటప్పుడు తల్లిదండ్రులే కాకుండా పిల్లలు కూడా హెల్మెట్‌లు ధరించాలన్నారు. సంస్థ కార్యదర్శి మళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ తరపున విశాఖ అర్బన్, అనకాపల్లి అర్బన్‌లలో ఇంతవరకు 30 పాఠశాలల్లో 3800 మంది పిల్లలకు హెల్మెట్‌లు అందజేశామన్నారు.అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూళ్ల యూనియన్ ప్రెసిడెంట్ రాజశేఖర్,వేగి వీరునాయుడు,ఆడారి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



అరబుపాలెంలో బోరు ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ బుజ్జి

మునగపాక: గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు అన్నారు. ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి నిధులతో ఏర్పాటు చేయనున్న మంచినీటి బోరుకు గురువారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరబుపాలెంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఎన్నికల్లో మహిళలే కీలకం

కోటవురట్ల: రానున్న ఎన్నికల్లో మహిళామణులు కీలకంగా వ్యవహరించాలని వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ పిలుపునిచ్చారు. కె.వెంకటాపురంలో వైఎస్సార్ చేయూత పథకం లబ్ధిదారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మహిళా పక్షపాతి అని, అధిక శాతం సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. మహిళలకు అండగా నిలిచి, అన్ని విధాలుగా ఆదుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలన్నారు. జగన్ సీఎం అయితేనే అందరి భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.

వీఆర్వో సూరిబాబు మృతిపై సంతాపం



సూరిబాబు (ఫైల్)

కోటవురట్ల: వీఆర్వో సూరిబాబు(34) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న లాలం సూరిబాబు రాజుపేట, సుంకపూరు, జల్లూరు గ్రామాల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టైఫాయిడ్‌తో విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పది రోజులుగా చికిత్సపొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. సూరిబాబు వీఆర్వోగా రెండు పర్యాయాలు ఉత్తమ ఉద్యోగి అవార్డు స్వీకరించారు. ఆయన మృతి పట్ల తహసీల్దారు వెంకటరమణ, సహచర సిబ్బంది సంతాపం తెలిపారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

యలమంచిలి: మున్సిపాలిటీలోని ఏఎస్ఆర్ కాలనీ పరిధిలో ఉన్న 154 మందికి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అల్లూరి సీతారామరాజు కాలనీ సచివాలయం పరిధి వార్డు ఇన్‌చార్జులు రాయి సతీష్, పడాల శ్రీను, పిళ్లా త్రినాథ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ కాలనీ సచివాలయ వార్డు అడ్మిన్ తలుపులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సీఎం పాలన



పీఎల్ పురంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న గొల్ల బాబూరావు, కంబాల జోగులు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



ఎస్.నర్సాపురంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కంబాల జోగులు, వరుదు కల్యాణి

పాయకరావుపేట: గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభకు ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, నియోజకవర్గ సమన్వయ కర్త కంబాల జోగులు అన్నారు. మండలంలోని పీఎల్ పురం, ఎస్.నర్సాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ వరుదు కల్యాణితో కలిసి వారు ప్రారంభించారు. పీఎల్ పురంలో రూ.40 లక్షల తో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ఎస్.నర్సాపురంలో రూ. 22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని, తాగు నీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ద్వారా పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామాల అభివృద్ధి, నాడు – నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి సీఎం జగన్‌మోహన్ రెడ్డి వల్లే సాధ్యపడిందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోను అమలు చేయని పథకాలు మన రాష్ట్రంలోనే అమలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వరుదు కల్యాణి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పీఎల్ పురం సర్పంచ్ పడాల సోమన్నదొర, ఎస్. నర్సాపురం గ్రామ స్థాయి నాయకులు పల్లేల కృష్ణార్జునరావు, పల్లేల వెంకట్, పీఆర్ డీఈ వై.హరి, ఏఈ కచేరీ, వైస్ ఎంపీపీ పల్లేల మణికంఠ స్వామి, ఎంపీటీసీ కొంతం నరేష్, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, సర్పంచ్ మంచాల అనిత, మంచాల గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం అభివృద్ధికి సీఎం జగన్ పెద్దపీట



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు స్వామి సత్యనారాయణ

మునగపాక: విద్యారంగం అభివృద్ధికి సీఎం జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని తోటాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడు–నేడు ద్వారా నిర్మించిన అదనపు తరగతి గదులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హైస్కూల్ హెచ్‌ఎం కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, సర్పంచ్ దొడ్డి మంగవేణి, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేతలు దొడ్డి బాలాజీ, షేక్ ఇస్మాయిల్, జగదీష్, దొడ్డి కోటేశ్వరరావు, ఆడారి సంతోష్‌కుమార్, బొడ్డేడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ పండగ



మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మునగపాక: మండలంలోని గవర్ల అనకాపల్లిలో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవకమిటీ చైర్మన్ మళ్ల ఈశ్వరరావు తగు చర్యలు తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ,విశ్రాంత తహసీల్దార్ సూర్యనారాయణ,సర్పంచ్ దొడ్డి మంగవేణి,ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, పార్టీ నేతలు షేక్ ఇస్మాయిల్, పరమేష్,నరేంద్ర తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన



మునగపాకలో రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నేతలు

మునగపాక: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ మునగపాకలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ నేతలు వి.వి.శ్రీనివాసరావు, బ్రహ్మాజీ, మహేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు,కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. సామాన్య ప్రజలకు సైతం బీజేపీ ప్రభుత్వంలో ఒరిగిందేమీలేదన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు టెక్కలి జగ్గారావు,అల్లారపు లోవేశ్వరరావు,అడారి రాంబాబు,మల్ల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి



జంపపాలెం జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు సూచనలిస్తున్న హెచ్‌ఎం ఏవీహెచ్ శాస్త్రి



పి.ధర్మవరంలో పరీక్ష సామగ్రిని అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు తదితరులు



విద్యార్థికి పరీక్షల సామగ్రిని అందిస్తున్న హెచ్‌ఎం అల్లావుద్దీన్

యలమంచిలి రూరల్: పదో తరగతి వార్షిక పబ్లిక్ పరీక్షలను విద్యార్థులంతా ఆత్మవిశ్వాసంతో రాసి,విజయం సాధించాలని మండలంలోని జంపపాలెం జెడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఏవీహెచ్ శాస్త్రి సూచించారు.గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షలు తొలి మెట్టులాంటివని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు బి.రమేష్, సభ్యులు పి.సంతోషి, ఎం.అరుణకుమారి, జి.రమణమ్మ, ఉపాధ్యాయులు కె.రమణ అప్పలనాయుడు,కె.ఉమామహేశ్వరరావు,కె. కృష్ణారావు,ఏఆర్‌సుధాకర్, ఏపీఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

ఎస్.రాయవరం: పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.రమణారావు అన్నారు. పి.ధర్మవరం ఉన్నత పాఠశాలలో ఫేర్‌వెల్ డేని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం 9 వ తరగతి విద్యార్థులు సమకూర్చిన పరీక్ష సామగ్రిని, హాల్ టిక్కెట్లను 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితాంబ, గారా ప్రకాష్, శోభారాణి, అప్పలనాయుడు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో టెన్త్ కీలకం

కోటవురట్ల: విద్యార్థి దశలో పదో తరగతి అతి కీలకమైనదని, జీవితాలను మలుపు తిప్పే సమయమని హెచ్‌ఎం షేక్ అల్లావుద్దీన్ అన్నారు. కె.వెంకటాపురం జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ఫేర్‌వెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. విద్యార్థులు ఆట పాటలు అలరించాయి. టెన్త్ విద్యార్థులు గురువుల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం జి.స్వామి వితరణతో విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, స్కేళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అరుణ, అప్పారావు, సువర్ణ, జె.వి.ప్రసాదరావు, పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి



పదో తరగతి విద్యార్థులతో వాడ్రాపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు,సర్పంచ్ నూకరాజు

మునగపాక: పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. మండలంలోని వాడ్రాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్‌ను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం రతన్ రాజు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



గోకివాడలో వైఎస్సార్‌సీపీ నాయకులు

రాంబిల్లి: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు జి.శ్రీనుబాబు, పిన్నంరాజు కిషోర్ తెలిపారు. గోకివాడలో గురువారం మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ ఎస్.వి. సూర్యనారాయణ, సర్పంచ్ శారద, మండల సచివాలయ కన్వీనర్ కె.రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు డి.గోవిందరావు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

కశింకోట: మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించడానికి భద్రత భరోసా కల్పిస్తూ కశింకోట సీఐ ఎం.వినోద్‌బాబు ఆధ్వర్యంలో 60 మంది సీఐఎస్ఎఫ్ బెటాలియన్ ఫోర్స్‌తో పోలీసులు గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కశింకోట, తీడ, తాళ్లపాలెం, బుచ్చియ్యపేట, కొత్తపల్లి, బయ్యవరం , రామన్నపాలెం, పరవాడపాలెం గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న శంకర్ మల్లిక్

పాయకరావుపేట: మండలంలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధనిశెట్టి రాజా కుమారుడు శంకర్ మల్లిక్ ఎస్.అన్నవరం (తుని)లో గల మంత్రి కార్యాలయంలో అందజేశారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన ముప్పిన ఈశ్వరరావుకు రూ. 90 వేలు, రాజానగరానికి చెందిన పిలాధి విజయ్‌కు రూ.3 లక్షలు, పాల్మన్‌పేటకు చెందిన కందల కాశీరావుకు రూ.60 వేలు, దొంకాడకు చెందిన వంగలపూడి గణేష్‌కు రూ.1.80 లక్ష ల చెక్కులను శంకర్ మల్లిక్ బుధవారం రాత్రి అందజేశారు.

ఆదిత్యుడి హుండీ ఆదాయం రూ.1.50 లక్షలు



సూర్యనారాయణ ఆలయంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

అనకాపల్లి: స్థానిక సుంకరమెట్ట సూర్యనారాయణ స్వామి ఆలయంలో గురువారం హుండీ ఆదాయం లెక్కించారు. మూడు నెలలకు గాను రూ.1,50,202 ఆదాయం సమకూరిందని దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కె.ఎం.నాయుడు, ఈవో కీర్తి ఆదినారాయణ, ధర్మకర్తలు పెంటకోట అప్పల నాయుడు, తాడి కోటేశ్వరరావు. విజ్జపు వాసు, పాలకవర్గ సభ్యులు చంద్రకళ, విద్యాసాగర్, పిల్లా రాజు, మళ్ల గణేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న విద్యార్థులు



నూకాంబిక అమ్మవారి సన్నిధిలో విద్యార్థులు

అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు నూకాంబిక అమ్మవారిని గురువారం దర్శించుకున్నారు. టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తమ స్కూల్‌కు అందించాలని అమ్మవారి పాదాల వద్ద హాల్ టికెట్లు ఉంచి ప్రార్థించారు. ప్రధానోపాధ్యాయుడు దేవరశెట్టి వెంకటేశ్వర్లు, టీచర్లు విద్యార్థులను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు నూకాంబిక అమ్మవారి దర్శనాకి తీసుకెళ్లారు. ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తల ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్, హిందీ అధ్యాపకుడు మహేంద్ర పట్నాయక్, వ్యాయామ ఉపాధ్యాయుడు మదన్‌మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఏకైక సీఎం జగన్



జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం: ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని రాజ్యసభకు ఎన్నికైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో ఎస్.రాయవరం మండలం జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇటీవల రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాకి రుణాలు ఇచ్చి వైఎస్ జగన్ పేదల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ కె.కుమార్ స్వామి, కొరుప్రోలు ఎంపీటీసీ కేసుబోయిన వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, రాముడురాజు, మణిరాజు, సీతారామరాజు, పుట్టా సుధాకర్, కొర్ని రాజారమేష్, పెదఉప్పలం సర్పంచ్ కోశెట్టి వెంకట రమణ, మాజీ జెడ్పీటీసీ కశింకోట నీలేంద్రరావు, వీఆర్వోలు శ్రీధర్, గోపి పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సీఎం జగన్‌తోనే సాధ్యం



ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ



హాజరైన లబ్ధిదారులు

మునగపాక: పేదల సొంతింటి కల సీఎం జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. స్థానిక మండల పరిషత్ హాలులో మండలంలోని 630 మందికి గురువారం ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను ఆమె అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించాలన్నారు. తహసీల్దార్ పాపారావు,ఎంపీడీవో మన్మధరావు,డీటీ వినయ్‌కుమార్, సర్పంచ్‌లు కాండ్రేగుల నూకరాజు, బొడ్డేడ శ్రీనివాసరావు, అందలా హేమలత నాయుడు, పార్టీ నేతలు ఆడారి కాశీబాబు, పిల్లి అప్పారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాండురంగ దేవస్థానం పాలక మండలి ఏర్పాటు



ప్రమాణ స్వీకారం చేస్తున్న పాండురంగ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి

పాయకరావుపేట: పట్టణంలోని శ్రీ రాధా రుక్మిణీ సహిత పాండురంగ స్వామి దేవస్థానానికి నూతన పాలక మండలిని ఏర్పాటు చేసినట్టు దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు తెలిపారు. పాలక మండలి చైర్మన్‌గా దగ్గుపల్లి సాయిబాబా అమరేశ్వరి, డైరెక్టర్లుగా మజ్జి అప్పయ్యమ్మ, రామాల వెంకటలక్ష్మి, అల్లంకి వెంకటలక్ష్మి, చిక్కాల రామలక్ష్మి, తూములూరి పరమేశ్వరి, లావేటి సన్యాసిరావు, తలారి సుబ్బారాజు, జగతా కుమారస్వామి, యియ్యుణ్ణి కృష్ణ స్వాములు నియమితులైనట్టు చెప్పారు. వీరితో శ్రీనివాసరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నరి సే వెంకటాద్రి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా పాల్గొన్నారు.

సైకోలను శిక్షించాల్సిందే

గీతాంజలి ఆత్మశాంతికి కొవ్వొత్తుల ర్యాలీ



యలమంచిలిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



అడ్డురోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

యలమంచిలి రూరల్/ఎస్.రాయవరం: సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు మనస్తాపం చెంది రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న తెనాలికి చెందిన గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళలు గురువారం రాత్రి యలమంచిలి పట్టణం, యలమంచిలి మండలం రేగుపాలెం , ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సొంతింటి కలను జగనన్న సాకారం చేశారని చెప్పిన గీతాంజలిని పొట్టనబెట్టుకున్న టీడీపీ,జనసేన సైకోలను కఠినంగా శిక్షించాలంటూ వైఎస్సార్‌సీపీ నేతలు, మహిళలు నినదించారు.

యలమంచిలిలో ఎమ్మెల్యే కన్నబాబురాజు కార్యాలయం వద్ద నిర్వహించిన ర్యాలీలో ఎంపీపీ బోదెపు గోవింద్,మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర మాట్లాడుతూ గీతాంజలి ఆత్మహత్య దురదృష్టకరమన్నారు.ఇందుకు కారణమైన దుండగులకు పోలీసులు చట్టప్రకారం శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, వార్డు కౌన్సిలర్లు దుంగా అచ్యుతరావు, దూది నర్సింహమూర్తి, ప్రగడ రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి కుమార్, కోడిగుడ్డు రమణ, యడ్ల వాసు, అడపా అప్పలనాయుడు, పట్టణానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు. రేగుపాలెంలో నిర్వహించిన ర్యాలీలో సర్పంచ్ రాజాన మహాలక్ష్మి గ్రామానికి చెందిన పలువురు మహిళలు,వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. అడ్డురోడ్డులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలకు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల ఉమాదేవి,సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ,దూళి శ్రీనుబాబు,వైఎస్సార్ సీపీ నాయకులు చోడిపల్లి కోదండం, మైలపల్లి అప్పరాజు, బొండా దివాణం,శ్రీనివాసరావు, మందగుదుల వెంకటరమణ,లక్కోజు ఆదిమూర్తి,వెలగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యంతోనే క్షయవ్యాధి నిర్మూలన



క్షయవ్యాధి అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు

అనకాపల్లి : క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరూ చైతన్యం కలిగి ఉండాలని హెచ్‌ఎం నీరజ అన్నారు. గవరపాలెం బాలికల హైస్కూల్ నుంచి పట్టణ పురవీధుల గుండా క్షయవ్యాధి లక్షణాలను వివరిస్తూ గురువారం విద్యార్థినులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1, 2 వారాలకు మించి దగ్గు రావడం, రెండు వారాలకు పైబడి జ్వరం ఉండడం, బరువు తగ్గడం, ఛాతీ నొప్పి రావడం, దగ్గినప్పుడు కఫంలో రక్తం పడడం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలోని ప్రభుత్వాస్పత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరీక్షలో క్షయవ్యాధి నిర్ధారణ అయిన రోగులకు రూ.500 విలువైన పోషకాహార కిట్టు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. దానిని రోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.